క్లుప్తంగా

'భగీరథ' ట్యాంకుల పరిశీలన



ధర్పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను, మంచినీటి ట్యాంకులను మిషన్ భగీరథ విభాగం ఇంజనీర్లు సీతఈ రామచందర్ గురువారం పరిశీలించారు. ట్యాంకుల ద్వారా నల్లాల్లోకి స్వచ్ఛమైన నీరు సరఫరా అవుతుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోపం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని ఇంజనీర్లు అధికారులకు సూచించారు. సర్పంచులు బాలరాజ్, విజయ రాములు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



సిరికొండ: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి జగన్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ మాలావత్ సంగీతరాజేందర్, వైస్ ఎంపీపీ రాజన్న, ఎంపీటీసీ గోవర్ధన్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ తిరుమల్, యూత్ ప్రెసిడెంట్ చిగురు శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా 'గ్లోబల్ యాక్సిసిబిలిటీ అవేర్నెస్ డే'



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో గ్లోబల్ యాక్సిసిబిలిటీ అవెర్నెస్‌డే (ప్రపంచ ప్రాప్యత అవగాహన దినం) ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రిటైర్డ్ ప్రొఫెసర్ గూడపల్లి శ్రీహరి, మానసిక వైద్యనిపుణులు ఆకుల విశాల్ హాజరై, మాట్లాడారు. జ్ఞాపకశక్తి, దివ్యాంగుల అవసరాలు వంటి పలు అంశాలను వివరించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, గౌరిశంకర్, మానసిక వికలాంగుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'తండ్రి దస్తగిరి.. అన్న యాదగిరి..'



నిజామాబాద్‌సిటీ: తన పేరు టింకు, తండ్రి పేరు దస్తగిరి, అన్న యాదగిరి, తనది భువనగిరి తామంతా దాదాగిరి చేస్తామంటూ మాట్లాడే బొమ్మ ప్రదర్శన బాలలను ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో గురువారం వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా మెజీషియన్ రంగనాథ్ (వెంట్రిలాక్విజం) 'మాట్లాడే బొమ్మ ప్రదర్శన' చేశారు. ఈ ప్రదర్శనకు బాలలు కేరింతలు, చప్పట్లు కొట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బొమ్మ మాట్లాడిన ప్రతి మాట నవ్వులు తెప్పించింది. బొమ్మ పిల్లల్లోని తెలివితేటలు పరీక్షిస్తూ డీఈవో, కలెక్టర్ ఎవరు అని వారితోటి చెప్పింది. కార్యక్రమంలో బాల భవన్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ఉమాబాల, వెంకటలక్ష్మీ, లక్ష్మన్, పుష్పలత, అర్చన, కల్పన, లత పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు ప్రదానం



నిజామాబాద్‌నాగారం: దళిత జాతి సమస్యలపై కృషి చేసిన సీనియర్ దళిత నాయకులు ఎడ్ల రాము, కేశపల్లి రవిలకు అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ తరఫున రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ బొల్గాల శామ్‌కుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెకు ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఇందల్వాయి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చంద్రాయన్‌పల్లిలో సబ్‌స్టేషన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి: ప్రతీ పల్లెకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషిచేస్తున్నామని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఇందల్వాయి మండలంలో గురువారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా రూ.2.10కోట్లతో చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూప్లానాయక్ తండా– మేఘ్యా నాయక్ తండాలను కలిపే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు, రూప్లనాయక్ తండా నూతన జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే చంద్రాయన్‌పల్లి నుంచి సామ్యానాయక్ తండా వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ పల్లెలో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయని, బీఆర్‌ఎస్‌తోనేరాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. రూప్లానాయక్ తండా సర్పంచ్ బాదవత్ అరుణతో పాటు ఆమె అనుచరులు సుమారు 30మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, ఎంపీపీ రమేష్ నాయక్, తహసీల్దార్ రోజా, ఎంపీడీవో రాములు నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు పాల్గొన్నారు.

తెయూ ఈసీ తీర్మానాలను అమలు చేయాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: తెయూ పాలక మండలి(ఈసీ) తీసుకున్న తీర్మానాలను అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లిలోగల నీలం రాంచంద్రయ్య భవన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 19, 26 మే 5, 12న తెలంగాణ విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశాలు జరిగాయన్నారు. ఈ సమావేశాల్లో వారు పలు తీర్మానాలు చేశారని, కానీ ఇప్పటివరకు ఒక్క తీర్మానం కూడా అమలు చేయలేదన్నారు. 19న జరిగిన సమావేశ నిర్ణయాలపై హైకోర్టు స్టే విధిస్తే మిగతా సమావేశాల నిర్ణయాలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయించడం లేదని ప్రశ్నించారు. యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించడంలో పాలకమండలి, ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెయూలో అవినీతిపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మనోజ్, నిఖిల్, స్నేహిత, దుర్గ ప్రసాద్, ప్రవీణ్, స్నేహిత్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్



గోవర్ధన్



కొండ గంగాధర్



చామంతి లక్ష్మి

ఖలీల్‌వాడి: నగరంలోని సీఐటీయూకార్యాలయంలో గురువారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, అధ్యక్షురాలు చామంతి లక్ష్మి ఏకగ్రీవం ఎన్నుకున్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం కాదని, కనీస వేతనం రూ.21వేలు అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్లాబ్ రేట్లు పెంచాలని, పీఎఫ్ ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు.

భిక్షాటన చేస్తూ వీవోఏల నిరసన



ధర్పల్లిలో భిక్షాటన చేస్తున్న వీవోఏలు

ధర్పల్లి: మండల కేంద్రంలో వీవోఏలు గురువారం వినూత్న నిరసన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను నెరవేర్చాలని కోరుతూ వీవోఏలు దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో భిక్షాటన చేసి, నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. వీవోఏలు నయీమ్, రాజేశ్వర్, నిర్మల ,అలేఖ్య తదితరులు ఉన్నారు.

డిచ్‌పల్లి మండలకేంద్రంలో..

డిచ్‌పల్లి: మండలకేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె గురువారం 24వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలోని 45 మంది వీవోఏలు సమ్మెలో పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న ఐకేపీ వీవోఏలు

ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్‌కు సన్మానం



సుభాష్‌నగర్: బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ సన్మానించారు. గురువారం హైదరాబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన బీజేపీ ఓబీసీ సమ్మేళనానికి జిల్లా నాయకులు వెళ్లారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. బీసీలంతా కేసీఆర్‌ను తరిమికొట్టే రోజుల్లో దగ్గర్లోనే ఉన్నాయన్నారు. యామాద్రి భాస్కర్, లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, మెట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించే వరకు పనులు చేయం!

రెంజల్ మండల సర్పంచులు



మాట్లాడుతున్న రెంజల్ మండలంలోని సర్పంచులు

రెంజల్(బోధన్): ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ఎలాంటి పనులు చేయమని మండలంలోని సర్పంచ్‌లు స్పష్టం చేశారు. మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ అధ్వర్యంలో మండలంలోని సర్పంచులు సమావేశం నిర్వహించి, సమస్యలపై చర్చించారు. అనంతరం ఎంపీడీవో శంకర్‌ను కలిసి పారిశుధ్య వారోత్సవాలను కార్యదర్శులతో చేయించుకోవాలని సూచించారు. తమకు బిల్లులు రాక అప్పుల్లో ఉన్నామని, రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు సైతం దూరంగా ఉంటామన్నారు. అవసరమైతే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని వివరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించే జిల్లా సర్పంచ్‌ల సంఘం నిర్ణయం మేరకు కార్యాచరణ ఉంటుందన్నారు. సర్పంచ్‌లు జాదవ్ గణేశ్, పాముల సాయిలు, రాజు, బీఆర్‌ఎస్ నాయకులు కిష్టయ్య, నర్సయ్య, లింగం, రాఘవేందర్, విజయ్, వసంత్, బాబునాయక్‌లు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక





డిచ్‌పల్లి (నిజామాబాద్‌రూరల్) : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2022 డిసెంబర్ 18న నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షా ఫలితాలు గురువారం వెలువడ్డాయి. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి హైస్కూల్ కు చెందిన విద్యార్థినులు కృషిక, శైలజ ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు స్వరూప ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి ప్రతి సంవత్సరం రూ.12వేలు చొప్పున నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్‌ను కేంద్రప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థినులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయుడు లక్ష్మన్ ను హెచ్‌ఎం స్వరూప తో పాటు ఉపాధ్యాయులు దిలీప్ కుమార్, సుదర్శన్, కృష్ణ, పోశెట్టి, ప్రసాద్, ఉషారాణి, గ్రామ పెద్దలు అభినందించారు.

సంక్షిప్తం

పాఠశాల అభివృద్ధికి విరాళం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు గైని సదాశివ్ గురువారం పాఠశాల అభివృద్ధి కోసం రూ.10,112 విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పైపుల రాజరెడ్డికి, సర్పంచ్ జక్కం చంద్రకళ బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ కార్యవర్గానికి సన్మానం..

సుభాష్‌నగర్: టీఎన్‌జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మామిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికై, గురువారం బాధ్యతలు స్వీకరించడంతో ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ వారిని సన్మానించారు. అదేవిధంగా అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కోశాధికారి రామినేని శ్రీనివాస్, కార్యదర్శి పోల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు సతీష్‌కుమార్ టీఎన్‌జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.



నీటి కొరత తీర్చడంపై హర్షం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్పలో బోరు మోటారును మంజూరు చేసి నీటి కొరతను తీర్చడంపై గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బోరు మోటారు మంజూరు చేశారని సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ తెలిపారు. నీటి కొరతను తీర్చినందుకు ఎమ్మెల్యేకు జీపీ పాలకవర్గం, ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



బాల్కొండ: కేంద్రలో అధికారంలో బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి విమర్శించారు. బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామంలో గురువారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రస్తు తం నీతి మాలిన ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి రాగానే భూమిలేని ఉపాధి కూలీలకు సంవత్సరాని కి రూ.12వేలు అందిస్తామన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల పంట రుణమాఫీ చేపడుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, శ్రీనివాస్, మహేశ్ దాసు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం వచ్చేదెప్పుడు?

- ఏళ్లుగా ఎదురుచూస్తున్న అన్నదాతలు
- స్పందించని రాష్ట్ర ప్రభుత్వం



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

సిరికొండ: మండలంలో యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న పంటలకు అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. గడిచిన మూడేళ్లలో యాసంగి సీజన్లలో వడగండ్లు కురిసి వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అయినా ఇప్పటికీ నష్టపోయిన రైతులకు పరిహారం విడుదల కాలేదు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నీటి మీద రాతలుగానే మిగిలిపోతోంది. 2021లో 262 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 2022లో 206 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చేసిన సర్వే ద్వారా వెల్లడైంది. ఈ ఏడాది మండలంలోని ఐరవై గ్రామాల్లో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు పదమూడు వందల ఎకరాల వరకు వరి పంట దెబ్బతింది. పంటలు చేతికందని పరిస్థితి నెలకొనడంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి..



గత రెండేళ్ల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి నేగు సాగు చేసిన పదమూడు ఎకరాల్లో వడ్లు పూర్తిగా రాలిపోయాయి. ఆ పంట చేతికి వస్తే రూ. ఆరు లక్షలకు పైగా ఆదాయం వచ్చేది. ఆదాయం పోవడంతో పాటు పెట్టుబడి రూ.నాలుగు లక్షల వరకు నష్టపోయాను. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలి.

– సుదర్శన్, రైతు, చీమన్‌పల్లి

'గొల్ల కుర్మల గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడలేదు'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: గొల్ల కుర్మల గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడలేదని మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌పై మాట్లాడారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవవేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ, కురుమలతో బలవంతంగా రేవంత్‌రెడ్డి వాఖ్యలకు నిరసనగా రాజారామ్‌యాదవ్ బుధవారం ధర్నా చేశారని తెలిపారు. రాజారామ్ యాదవ్ గొల్ల, కురుమలకు చేసిందేమి లేదన్నారు. ధర్నాకు రాకుంటే జరిమానాలు చేస్తామని భయభ్రాంతులకు గురిచేసినట్లు ఆరోపించారు. యాదవులు, కురుమలను కించపరిచే విధంగా ఎలాంటి వాఖ్యలు చేయలేదని, దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ఉన్నాయని స్పష్టం చేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు కట్టి ఏళ్లు గడుస్తున్నా, ఇంత వరకు ఇవ్వలేదని దీనిపై రాజారాంయాదవ్ సీఎం దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదన్నారు. మునుగోడులో టీఆర్‌ఎస్ మోసం చేస్తే ఎందుకు ప్రగతి భవన్ ముట్టడికి పిలుపు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజారామ్ యాదవ్ ఇచ్చిన గాంధీభవన్ ముట్టడి కార్యక్రమానికి ఎవరూ వెళ్లే అవసరం లేదన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణురాజ్, కేశ మహేష్, రవీందర్, సాయిబాబా, విపుల్ గౌడ్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి ఎంపీడీవోగా లక్ష్మణ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నటరాజ్ బదిలీపై జక్రాన్‌పల్లి వెళ్లారు. ఆయన స్థానంలో లక్ష్మణ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి ఎంపీడీవో లక్ష్మణ్ బదిలీపై ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. ఆయన స్థానంలో ధర్పల్లి ఎంపీడీవో నటరాజ్ జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.



సమాచారం..

నేడు జిల్లాకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాక

నిజామాబాద్‌అర్బన్: జిల్లాకు నేడు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ ఇషక్ రానున్నట్లు సమాచారం. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం ఆటోనగర్‌లో బైయితుల్‌మాల్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటిలో జరిగే శిక్షణ కార్యక్రమలు, అలాగే లింక్ కంప్యూటర్‌లో జరిగే శిక్షణ కార్యక్రమలను ఆయన ప్రారంభిచనున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	57,257	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	25	40
బీరకాయ	35	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	70	90	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	50	70	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- బిచ్చగాడు-2- 10.30,4.30,10.20
అన్నీ మంచి శకునములే- 1.30,7.25
స్క్రీన్-2- అన్నీ మంచి శకునములే - 10.40,10.40
కస్టడీ -1.35,4.40
బిచ్చగాడు-2- 7.40
స్క్రీన్-3 - ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లీష్)3డీ-10.25 7.20,10.20
కేరళ స్టోరీ(తెలుగు)-1.30
ఫాస్ట్ ఎక్స్(తెలుగు)3డీ-4.20
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లీష్) 3డీ -10.30 1.30,4.30,7.30,10.30
స్క్రీన్-2- ఫాస్ట్‌ఎక్స్(తెలుగు)-9.30, 12.30,6.45
3డీ-గార్డియన్స్ ఆఫ్(ఇంగ్లీష్) -3.30
ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
స్క్రీన్-3- ది కేరళ స్టోరీ(తెలుగు)- 10.20,7.10
ది కేరళ స్టోరీ(హిందీ)-1.00
బిచ్చగాడు-2 -4.00,10.15
స్క్రీన్-4- కస్టడీ -12.25,6.50
అన్నీ మంచి శకునములే -3.35, 10.00
దేవి బిచ్చగాడు-2
నటరాజ్ ఫాస్ట్ ఎక్స్(తెలుగు)
లలితామహల్ అన్నీ మంచి శకునములే
విజయ్ విరూపాక్ష